16-09-2020

# 178. కేశవ నారాయణ

రాగం : హిందోళ

V. 2-365

స్వర రచన: శ్రీ జి.బాలకృష్ణ ప్రసాద్

కేశవ నారాయణ కృష్ణ గోవిందముకుంద
మూసినముత్తెమువలె మొక్కేము నీకు

నెమ్మి చక్రాయుధుడవు నీవు గలవటుగాన
పమ్మి మాకు నెన్నడును భయమేలేదు
యిమ్ముల లక్ష్మీ పతివి యేలిక వైతివిగన
సమ్మతి మాకు సర్వ సంపదలు గలవు

పుట్టించిన వాడవు భూధవుడ వటుగన
దట్టముగ నెంచగ పదస్థుడ నేను
తొట్టి కరిరాజవరదుడ నీవేదిక్కుగన
గట్టిగా నాకోరికలిక్కడ ఫలియించెను

గురువవు గొల్లలకు గోవిందరాజవుగన
నిరంతరము పాడి నిండెను మాకు
చిరంతన దేవుడవు శ్రీ వేంకటేశ్వర నీవు
పరము నిహము మాకు బలువుగాకలిగె

* * *